

# ఈ ప్రేమ లోకంలో

## ఎవరి ప్రేమలు వారివి

అను

### ఒకానొక టూకీ కథ

రెండు పాములు [అఫ్‌కోర్స్. ఆడా. మగా] ప్రేమించుకున్నాయిట. ఓ మధ్యాహ్నం మొగలి పొద నీడలో అవి బుసబుస ముద్దులాడుకొని సరసర పెన వేసుకుపోయి మిలమిల మెరిసిపోయేయిట. ఆ సమయంలో వాటిని చూసిన ఓ కప్పకవి ముగ్ధురాలైపోయి. ఎంతెంతగానో మురిసి పోయి. "ఆహా. ఈ లోకమంతా ప్రేమ మయం_అవునవును ప్రేమమయం" అని గొంతెత్తి బెకబెక పాడిందట. మొగలి పొదనీడంతా ఆ విధంగా తెప్పలుగ ప్రేమ మయమయిందనే సుగమ సంగీతం వినగానే పదివేల కప్పలు అక్కడికి చకచక బెకబెక చేరాయిట. అంతలో ప్రేమ పరిష్వంగం నుంచి విడిపోయిన ఆ జంట పాములకు జాయింటుగా ఆకలేసిందట. దాన్తో ఆ పాములజంట కప్పకవితోసహా దొరికినన్ని కప్పల్ని వేర్వేరుగా భుజించి సుఖించే యిట. దొరకని కప్పలప్పుడు పాముల ప్రేమ ఏదైనా కావచ్చుకాని కప్పలయెడల ప్రేమ మాత్రం అది కాదు కాదని తెలుసు కున్నాయట.

టెంపరరీగా ఆలు మగలైన రెండు కప్పల కామ ప్రేమని తిలకించిన ఓటూరీగ కవికుల తిలకుడుకూడా కవ్వించబడినవాడై రెచ్చిపోయినవాడై. జగమంతా ప్రేమ మయం మయం మయం ప్రేమమయంఅని పాడిపాడి పాపాలు కడిగేసుకొని శుభ్రుడై

కొంతుడై సర్వ జగన్మిత్రుడై చివరకి ఓ లేలేత కప్పచేత భక్షింపబడ్డాట్ట. 'సత్యంతెలియని తూరీగ చచ్చిం'దనే సామెత అప్పటినుంచే పుట్టిందట.

ఓ పులితల్లి పురిటి నొప్పులుపడ్డంచూసి "అయ్యో లోకంలో బాధలందరికీ సమానమే కదా. కష్టమయమైన లోకాన్ని ప్రేమమయం చేయవలసిందే కదా" అనే పుణ్యచింతతో, కళ్ళనిండా జాలి నింపుకుని, భయాన్ని జయించుకుని. జాతి ద్వేషాన్ని రూపుమాపుకొని ఆ పులితల్లి సాయానికి వెళ్ళిన ఓ మేకతల్లి ఆ పులి కడుపులోంచి మూడు పులి పిల్లల్ని భద్రంగా సులభంగా తల్లికి ఏనొప్పి కలక్కుండా బైటకి తీయడంతో అదిచూసి మిక్కిలిసంతసించిన భగవంతుడు ఆ మేకతల్లిమీద పూల వర్షం కురిపించబోయేట్ట కాని అంతలో ఆపులితల్లి ఆమేక తల్లిని తినేసి కడుపు నింపుకుని తన వెచ్చని పాలతో తన పిల్లల కడుపులు నింపి వాటిని ప్రేమగా ముద్దులాడుతుండగా భగవంతుడు పుష్పించిన వర్షం పులి తల్లీ పిల్లల్ని పునఃపునః పులకరింతల్లో ముంచిందట.

ఓ గ్రామంలో ఓ షావుకారు ఓ పంచదార మిల్లు లేపి, కూలీలకి కాణీ కాణీ జీతాలిచ్చి మిల్లు నడిపిస్తుండగా మొదట్లో అతనికి

## విషారా

కొంత నష్టంరాగా. అతను కూలీలని "సోదరులారా" అని నోరారా పిల్చి "ఈ పంచదార సంస్థ నాలుక్కాలాలు నిలబడి మీరు, నేనుకూడా బాగుపడాలంటే మీరు కొన్నాళ్ళయినా ఎలాగయినా బాధపడయినా నేనిచ్చే కాణీల్ని వదులుకొని నేనివ్వబోయే దమ్మిడీల్ని పుచ్చుకొని పనిచేయరా సోదరులారా?" అని పరమ సోదరప్రేమతో అతిజాలిగా బతిమాలుకోగా, అతని మాటతీపికి ముగ్ధులైపోయి. కంటి నీటికిజాలిపడిపోయి సోదర ప్రేమకి పులకించిపోయిన కూలీలు దమ్మిడీలతోనే దినాలు వెళ్ళబుచ్చుకొందికి వప్పుకొని పని చేయగా చేయగా 'షావుకారు సోదరుడికి నచ్చల్నచ్చలు నాబాలు గుమ్మరించేసినయ్ కదా, మరప్పుడు మా కాణీ జీతాల మాటేటని' "కూల్లంజకొడుకు"లడిగితే" "అడగడమేకాదు ఘోరం ఘోరంగా సమ్మెలూ సత్యాగ్రహాలూకూడా చేస్తే "షావుకారు వాళ్ళకి మక్కలిరగ్గొట్టించడా మరి! దిక్కున్నచోట చెప్పుకోండొసె అనడా మరి! "షావుకార్ని" ప్రేమించే కూలీల గతి "ఆ కరువుకు ఏటవుద్దో ఆడే మనకి తెలియజెప్పడా మరి"!

అవును మరి, ప్రేమకి జాతులున్నవి కదా! ★


నగరంలో ప్రసిద్ధిగాంచిన డీలక్స్ వస్త్రముల షాపు



అందరి దృష్టి ఇంట్లోగాని, బయటగాని అందమైన రంగులు గల వస్త్రాలపై లగ్నమవుతుంది. మంచి రంగులు, అందమైన డిజైనులు గల వస్త్రాలు ధరించినప్పుడు ఆకర్షణీయము సహజంగ కలుగుతుంది. ఆధునిక ప్రపంచంలో క్రొత్తరకాలు. నాణ్యత గల వస్త్రాలకు ఎల్లప్పుడు "అశోక్ స్టోర్సు"ను గుర్తుంచుకొనండి.

భారత దేశములో పలు ప్రాంతములలో తయారయ్యే సిల్కు చీరెలు అందరికి అన్ని సమయాలలో పనికివచ్చే కంజీవరం, బెనారస్, కోటా, పటోలా పై అండ్ డై టెంపుల్‌బార్డరు షిఫాన్, చినాన్ ప్రింట్సు, యంబ్రాయిడరి చీరెలకు నగరంలో ప్రసిద్ధిగాంచిన డీలక్స్ వస్త్రముల షాపు.

అశోక్ స్టోర్సు (లీడింగ్ షాపింగ్ సెంటర్)

బీసెంటురోడ్డు, విజయవాడ-2.